# పరమహంసోపనిషత్తు

– డా. కోగంటి రామానుజాచార్యులు

**ఉపోద్ఘాతము :**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః।
స్థిరైరంగైస్తుష్టువంసస్తనూభిర్వ్యశేమ దేవహితంయదాయుః॥

ఓం శాంతిః శాంతిః శాంతిః.

శుక్లయజుర్వేదాంతర్గతమైన పరమహంసోపనిషత్తులో యతీశ్వరులైన పరమహంసల లక్షణములు నియమములు స్థానము మొదలైనవిషయములు బ్రహ్మ నారద సంవాదంగా ప్రతిపాదించబడినవి. ఒకానొక సందర్భంలో బ్రహ్మమానస పుత్రుడైన నారదుడు బ్రహ్మకి నమస్కరించి, **"యోగినామ్పరమహంసానామ్కోమార్గః? తేషామ్కాస్థితిః?"** యోగులలో మహామహనీయులగు పరమహంసలు ఏ తీరుగా, ఏ మార్గము ఆశ్రయించినవారై ఉంటారు? వారి యొక్క స్థితి–సంప్రదాయాలు, దర్శనఅవగాహనలు, మార్గాణ్వేషణలు, ఎలావుంటాయి? దయతో వివరించండి. అని అడుగగా, బ్రహ్మ ఈవిధంగా చెప్పారు.

పరమహంసల ఆత్మానుభూతి అనిర్వచనీయము! ఆ మార్గం చెప్పటం దుర్లభతరము. అనేక మంది యోగులలో ఆస్థానము అధిరోహించువారు ఎక్కడో ఒక్కొక్కరు ఉంటారు. **బాహుళ్యో ఏకో భవతి!** అయినా కూడా ఈ జీవుని మహదాశయము అదియే కాబట్టి, మహనీయులగు పరమహంస విషయమై కొన్ని విశేషాలు బోధించాడు.

పరమహంస–నిత్యకూటస్థుడై (మూలరూపుడై), నిర్మలాత్మస్వరూపుడై–సర్వము స్వస్వరూపంగా దర్శిస్తూఉంటారు. వేదములు ఆతనిని "వేదపురుషుడు" అని అభివర్ణిస్తున్నాయి. విదితవేద్యుడు (తెలుసుకోవలసినది తెలుసుకొన్నవాడు)–అని పండితులు కీర్తిస్తారు. ఆతని చిత్తము సర్వదా సర్వత్రా సర్వాంతర్యామియైన పరంబ్రహ్మయందేలగ్నమై, అంతటా అన్నింటినీ పరబ్రహ్మముగానే దర్శిస్తూ ఉంటారు. అందుచే పరంబ్రహ్మ పరమహంసల యందు పరిపూర్ణానుభవమూర్తిగా అవస్థితుడనై ఉంటాడు. పరమహంస అగువానికి పరబ్రహ్మకు భేదమే ఉండదు. “ఈ బ్రహ్మాండమునందు నాది అయినది లేదు. నాది కానిది లేదు"... అని సత్–న్యాసి అయి ఉంటారు.

పరమహంసలు చతుర్విధ ఆశ్రమములు అధిగమించినవారు కదా ! మరి, వారికి పుత్ర – మిత్ర — కళత్రాది లోకరీతి సంబంధ—బాంధవ్యములు ఉండవా? సన్న్యాసాశ్రమవాసులవలె కౌపీనము, దండము, ఆయాభౌతికవిశేషాలు...ఇవన్నీ కలిగి ఉంటారా? వేదాధ్యయనులవలె శిఖయజ్ఞోపవీతము స్వాధ్యాయనము ధారణ చేస్తూ–నిర్వర్తిస్తూ ఉంటారా? ఈలోకములను, లోక విషయములను వారు ఏ దృష్టితో చూస్తూ ఉంటారు? అంటే.. **అసౌస్వపుత్రమిత్రకలత్రబన్ధ్వాదీఞ్శిఖాయజ్ఞోపవీతేస్వాధ్యాయం చ సర్వకర్మాణిసంన్యస్యాయం బ్రహ్మాండం చ హిత్వా కౌపీనం దండమాచ్ఛా దనం చస్వశరీరోపభోగార్థాయ చ లోకస్యోప కారార్థాయ చ పరిగ్రహేత్**

పుత్ర–మిత్ర–కళత్ర...ఇత్యాదులన్నీ 'ఆత్మస్వరూపం' గా దర్శిస్తూ, బాహ్యానామ రూపాలు, సంబంధ బాంధవ్యాలు బాహ్యముననే త్యజించినవారై ఉంటారు. ఈ శరీరధారణ రక్షణ కొరకు మాత్రమే కౌపీనము(వస్త్రము), దండము ధరించి, పుత్ర–మిత్ర కళత్రములనుగాని, శిఖయజ్ఞోపవీత స్వాధ్యాయనములు గాని, పరికరములు.. వీడన్నిండినీ, ఏది పరిగ్రహించినా ఇది లోక శుభము–సహజీవులకు సౌకర్యము ఆనందము కలుగజేయుటకు, లోక మర్యాద కొరకు మాత్రమే!.. అనే ఉద్దేశ్యము కలిగి

ఉంటారు. తన కొరకై ఏదీ స్వీకరించరు. ఎవరైనా బుద్ధిచే పరమహంస అవుతాడుగాని, దేహముచే కాదు! దేహాది అహంకారములచే కాదు! ఆశ్రమమునుబట్టి కాదు! "శబ్ద-స్పర్శ-రూప-రస-గంధాలు దేహసంబంధమైనవి. మనస్సు జగన్నాటక మునకు అంతర్గతమైనది. అవి నాకు సంబంధించినవి కావు"... అని భావిస్తారు. నింద-స్తుతి, మత్సరము, దంభము, దర్పము, ఇచ్ఛా-ద్వేషములు, సుఖ-దుఃఖములు, కామ-క్రోధాదులు-ఇవన్నీ ప్రక్కకునెట్టి, వాటన్నిటికీ అతీతమై జ్వాజ్వల్యమానంగా వెలుగుచున్న ఆత్మనేసర్వదా-సర్వత్రాదర్శిస్తూ ఉంటారు. "ఇవన్నీ పై పై మెరుగులు. అసలు వస్తువు ఆత్మవస్తువే". అని ఆత్మకు అన్యమైనవన్నీ గమనిస్తూ ఉంటారు.

దండం ధారణ

సర్వాన్కామాన్పరిత్యజ్య అద్వైతే పరమస్థితిః।
జ్ఞానదండో ధృతో యేన ఏకదండో స ఉచ్యతే॥

పరతత్వమగు పరమాత్మ ఈ సకల రూపధారి వలె జగత్సృష్టికి కనిపిస్తున్నారని ఈ అనేకంగా కనిపించేదంతా 'ఏకమ్' అయి ఉన్నదని గ్రహించి దృఢముగా బుద్ధితో అట్టి "జ్ఞానదండము"ను చేత ధరించి ఉంటాడో... ఆతనిని ఏకదండీ అని అంటారు. ఎవ్వడైతే, కేవలము కొయ్య దండమును చేతిలో ధరించి, ఆత్మజ్ఞానవర్జితుడై సర్వప్రాపంచికమైన ఏవో విషయాలను పొందాలి అనే ఆశలను కొనసాగిస్తూ ఉంటాడో అతడు పతితుడౌతాడు.

బిక్షకుడు

నాఽఽవాహనం న విసర్జనం న మంత్రం న ధ్యానంనోపాసనం చ న లక్ష్యం నాలక్ష్యం న పృథగ్నాపృథగహంన న త్వం న సర్వ చానికేతస్థితిరేవ భిక్షుః సౌవర్ణాదీనంనైవ పరి గ్రహేన్న లోకం నావలోకం చాఽఽబాధకః క ఇతిచేద్బాధకోఽస్త్యేవ యస్మాద్భిక్షుర్హిరణ్యం రసేన దృష్టంచ స బ్రహ్మహా భవేత్.

దిగంబరుడు దేహాదుల వస్త్రధారణను అధిగమించి తనయందు, సర్వులయందు ఆత్మనే దర్శించువాడు. నమస్కారముగాని, దేవతాసంబంధమైన స్వాహాకారముగాని, పితృదేవతాసంబంధమైన స్వధాకారముగాని, నిందా-స్థుతులుగాని లేనివాడై, ఏది ఎంతవరకు, ఎట్లా లభిస్తే అంతవరకు లీలామాత్రమేనని స్వీకరించువాడు. ఆతడు దేనినీ ఆహ్వానించడు, విసర్జించడు. మంత్రము-ధ్యానము, ఉపాసనము, నేను-నీవు-అతడు, ఇల్లు, వాకిల... ఇవన్నీ ఉండీ... వాస్తవానికి ఏవీలేనివాడై ఉంటాడు. స్థిరచిత్తుడై సర్వత్రా ఆత్మయొక్క అనన్య దర్శనంతో ఆనందంగా ఉంటారు. అతడే బిక్షువు. (బిక్షువు = చీకటినిక్షయింపజేసుకొన్నవాడు).

ఏ భిక్షకుడైతే లోకసంబంధమైన సన్న్యాసాశ్రమ సంబంధమైన వస్త్ర ఇత్యాదిధారణను వస్తుసంపదకొరకై, బిక్షలతోను జీవిస్తూ ఉంటాడో అతడు ఆత్మద్రోహి, పాపవృత్తుడు అవుతాడు. ఇతరులను బాధించేవాడు, బంగారమును, సంపదలను ఇష్టంగా చూసేవాడు బ్రహ్మతత్వ మార్గమును పొందలేడు, బావిలోపడిన రాయివలె అల్పజన్మలను పొందుతారు.

ఏ భిక్షువు బంగారాన్ని సర్వకోరికలకు అతీతుడైయుండి, దుఃఖముచే ఉద్విగ్నతపొందడో, సుఖముతో పొంగిపోడో, త్యాగబుద్ధి కలవాడై ఉంటాడో, రాగ-ద్వేష-శుభ-అశుభముల పట్ల ఎట్టి అనుబంధ భావము విడచి సమస్త ఇంద్రియముల యొక్క గతులను మనస్సునందు అదుపుచేస్తాడో ఆ భిక్షకుడు "బ్రహ్మవేత్త మాత్రమే" కాకుండా, "బ్రహ్మమే" తానై పరమహంసగా ప్రకాశించుచున్నాడు, కృతకృత్యుడౌతున్నాడు.

స్వస్తి

# పరమహంసోపనిషత్

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యోఽరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**హరిః ఓం**

అథ యోగినాం పరమహంసానాం కోఽయం మార్గస్తేషాం కా స్థితిరితి నారదోభగవంత ముపగత్యోవాచ. తం భగవానాహ. యోఽయం పరమహంస మార్గోలోకే దుర్లభతరో న తు బాహుల్యో యద్యేకో భవతి స ఏవ నిత్యపూతస్థఃస ఏవ వేదపురుష ఇతి విదుషో మన్వంతే మహాపురుషో యచ్చిత్తం తత్సర్వదా మయ్యేవావతిష్టతే తస్మాదహం చ తస్మిన్నేవావస్థీయతే. అసౌ స్వపుత్రమిత్ర కలత్ర బన్ధ్వాదీఞ్ఛిఖాయజ్ఞోపవీతేస్వాధ్యాయం చ సర్వకర్మాణిసంన్యస్యాయం బ్రహ్మాండం చ హిత్వా కౌపీనం దండమాచ్ఛాదనం చస్వశరీరోపభోగార్థాయ చ లోకస్యోపకారార్థాయ చ పరిగ్రహేత్, తచ్చ నముఖ్యోఽస్తి కోఽయం ముఖ్య ఇతి చేదయం ముఖ్యః ॥ ॥ 1 ॥

న దండం న శిఖం న యజ్ఞోపవీతం న చాచ్ఛాదనం చరతి పరమహంసః. న శీతం న చోష్ణం న సుఖం న దుఃఖం న మానావమానే చ షడూర్మివర్జితో నిందాగర్వమత్సరదమ్భదర్పేచ్ఛాద్వేష సుఖ దుఃఖకామక్రోధలోభమోహహర్షాసూయా హంకారాదీంశ్చ హిత్వా స్వవపుః కుణపమివ దృష్యతేయత స్తద్వపురపధ్వస్తం శయవిపరీతమిథ్యాజ్ఞానానాం యో హేతుస్తేననిత్య నివృత్తస్తన్నిత్య బోధస్తత్స్వయమేవ అవస్థితిస్తం శాంతమచల మద్వయానందవిజ్ఞానఘన ఏవాస్మి ॥

తదేవ మమ పరన్ధామ తదేవ శిఖా చ తదేవోపవీతం చ. పరమాత్మాత్మనోః ఏకత్వజ్ఞానేన తయోర్భేద ఏవ విభగ్నః సా సంధ్యా ॥ ॥ 2 ॥

సర్వాన్కామాన్పరిత్యజ్య అద్వైతే పరమస్థితిః ।
జ్ఞానదండో ధృతో యేన ఏకదండో స ఉచ్యతే ॥
కాష్ఠదండో ధృతో యేన సర్వాశీ జ్ఞానవర్జితః ।
స యాతి నరకాన్ఘోరాన్మహారౌరవసంజ్ఞకాన్ ॥
ఇదమంతరం జ్ఞాత్వా స పరమహంసః ॥ ॥ 3 ॥

ఆశాంబరో న నమర్కారో న స్వధాకారో న నిందా న స్తుతిః యాదృచ్ఛికో భవేద్భిక్షుః. నాఽఽవాహనం న విసర్జనం న మంత్రం న ధ్యానంనోపాసనం చ న లక్ష్యం నాలక్ష్యం న పృథగ్నాపృథగహంన న త్వం న సర్వ చానికేతస్థితిరేవ భిక్షుః సౌవర్ణా దీనంనైవ పరిగ్రహేన్న లోకం నావలోకం చాఽఽబాధకః క ఇతిచేద్బాధకో అస్త్యేవ యస్మాద్భిక్షుర్హిరణ్యం రసేన దృష్టంచ స బ్రహ్మహా భవేత్. యస్మాద్భిక్షుర్హిరణ్యం రసేన స్పృష్టం చేత్ స పౌల్కసో భవేద్యస్మాద్భిక్షుర్హిరణ్యం రసేనగ్రాహ్యం చ స ఆత్మహా భవేత్. తస్మాద్భిక్షుర్హిరణ్యం రసేన న దృష్టం చ నస్పృష్టం చ న గ్రాహ్యం చ. సర్వే కామా మనో గతావ్యావర్తంతే. దుఃఖే నోద్విగ్నః సుఖే న స్పృహా త్యాగో రాగే సర్వత్రశుభాశుభయోః అనభి స్నేహో న ద్వేష్టి న మోదం చ. సర్వేషామింద్రియాణాం గతిరుపరమతే య ఆత్మన్యేవావస్థీయతే. యత్పూర్ణానందైకబోధస్తద్బ్రహ్మైవాహమస్మీతి కృతకృత్యో భవతి కృతకృత్యో భవతి ॥ ॥ 4 ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యోఽరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి పరమహంసోపనిషత్తు సమాప్తః**